www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

| Volume : 13 | Issue : 310 | Rangareddy | Editor : Yela Purushothom | 28,WEdensday,January,2026 | Pages : 4+ | Price : 3/- |
|---|---|---|---|---|---|---|

## ఘనంగాశ్రీ వీరాంజనేయ స్వామి అష్టాదశవార్షిక బ్రహ్మోత్సవములు

● బ్రహ్మోత్సవములలో పాల్గొన్న తుంగతుర్తి రవి





మేడిపల్లి,జనవరి27(నగరనిజం)గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లివిష్ణుపురి కాలనీలోని శ్రీ వీరాంజనేయస్వామి వారి 18వవార్షికబ్రహ్మోత్సవాలు25 జనవరి నుండి 27 జనవరి 2026 వరకుభక్తి శ్రద్ధలతో అత్యంత ఘనంగానిర్వహించబడ్డాయి.ఈ బ్రహ్మోత్సవాల్లో విష్ణుపురి కాలనీతో పాటు లేక్ వ్యూకాలనీ,హ్యాపీ హోమ్స్,ఆర్టీసీకాలనీ, సాయి ఐశ్వర్య కాలనీ, సత్యనారాయణపురం కాలనీ, సాయి ప్రియ కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతంచేశారు.ఈ కార్యక్రమంలోపీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తిరవిశ్రీవీరాంజనేయస్వామినిదర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ..... 2007సంవత్సరం నుండి భక్తుల సహకారంతో నిరంతరంగాజరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతి యేటాఅన్నదానంనిర్వహిస్తున్న కృష్ణ మూర్తికి కృతజ్ఞతలుతెలిపారు.అలాగే ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక భావనకు ప్రతీకగాఈబ్రహ్మోత్సవాలు నిలుస్తున్నాయని అన్నారు.ఈబ్రహ్మోత్సవాల నిర్వహణలో రామ్ గోపాల్ రావు,అమర్,యాదగిరి, రవి,బి. బాబురావు, నాగేశ్వర్ రావు,దాసు,శ్రీశైలం,సతీష్,రమేష్,సాయిరెడ్డి,అనిల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జిల్లాలో 54 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు

● 35,986 మంది విద్యార్థులు హాజరు... అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి .




మెదక్ బ్యూరో: నగర నిజం: సంగారెడ్డి జిల్లా . ఇంటర్ పరీక్షలు -- 2026 జిల్లాలో వచ్చేనెల ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్మీడియట్ బోర్డు షెడ్యూల్ ప్రకారం ఇంటర్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లుపూర్తి చేయాలని అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి అధికారులను ఆదేశించారు . మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షలు ఏర్పాట్లపై పోలీస్ ,రెవెన్యూ ,పోస్టల్ శాఖ, ఇంటర్మీడియేట్ బోర్డు అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... జిల్లాలో మొత్తం 54 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ పరీక్షలకు 35,986 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు, ఆదివారాలు కూడా కలుపుకొని, రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి 5.00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు .ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విభాగంలో 15,897 మంది, వొకేషనల్?లో 1,865 మంది కలిపి మొత్తం 17,762 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. రెండో సంవత్సరంలో జనరల్?లో 16,316 మంది, వొకేషనల్?లో 1,908 మంది కలిపి 18,224 మంది విద్యార్థులు హాజరవుతారని, మొత్తం మీద 35,986 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. అన్ని పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో, ఇంటర్ బోర్డు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. సిబ్బంది, ఇన్విజిలేటర్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్?టీసీ యాజమాన్యం రవాణా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తగిన మౌలిక సదుపాయాలు, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు .మాల్ ప్రాక్టీసులు జరగకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని స్పష్టం చేశారు. విద్యార్థులు హాల్?టికెట్లతో నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవిందరామ్, సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కలెక్టరేట్ ఏ ఓ అంథోని ,సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చేవెళ్ల కోర్డు ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్ గీతా వనజాక్షి పదవికి రాజీనామా



మొయినాబాద్, జనవరి 27 (నగర నిజం): చేవెళ్ల కోర్డులో ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్గా పనిచేస్తున్న గీతా వనజాక్షి తన పదవకి రాజీనామా చేసి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారంకు చెందిన గీతావనజాక్షి చేవెళ్ల కోర్టులో ప్రభుత్వ అసిస్టెంట్ ప్లీడర్ గా పనిచేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిరల్గా పోటీ చేసేందుకు సిద్ధమైనా తన పదవికి రాజీనామా చేస్తూ చేవెళ్ల కోర్టు న్యాయమూర్తికి రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ప్రభుత్వం అప్పగించిన అసిస్టెంట్ ప్లీడర్ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించానన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే తన పదవికి రాజీనామా చేసి మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగుతున్నానన్నారు. గతంలో పెద్దమంగళారం సర్పంచ్గా పనిచేసిన అనుభవంతో మళ్లీ ప్రజా సేవ చేయడానికే కౌన్సిర ల్ గా పోటీ చేస్తున్నానన్నారు. గతంలో చేసిన అభివృద్ధి, మంచి పనులను గుర్తించిన గ్రామ ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని కోరారని.. వారి ఆదరణతోనే ఎన్నికల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయి పోటీలకు విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థిని ఎంపిక





ఇబ్రహీంపట్నం, జనవరి 27 ( నగరనిజం ) : అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలని విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రుద్రాణి అన్నారు. ఎస్జీఎఫ్ నెట్ బాల్ లో జిల్లాస్థాయి, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇబ్రహీంపట్నం మండలం పెత్తుల్ల గ్రామానికి చెందిన చిలుకల సత్తయ్య కుమార్తె లిఖిత విజ్ఞాన్ హై స్కూల్ లో చదువుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. ఈ నెల 28నుండి 31 వరకు మహారాష్ట్ర లో జరిగే జాతీయ స్థాయి అండర్ 17 నెట్ బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంల నుండి ప్రాతినిధ్యం వహించినుందని తెలిపారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ రూద్రాణి మాట్లాడుతూ.. అమ్మాయిలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులను కేవలం చదువు ఒక్కటే కాకుండా ఆటపాటల్లో కళా సాంస్కృతిక రంగాల్లోను అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో ఆన్న నైపుణ్యాలను వెలికి తీసి వాటిని ప్రోత్సహించడమే మా ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. అనంతరం విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్న స్కూల్ పీఈటీ రాజశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సరిపడా సిబ్బంది, బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , జెడ్పి సీఈవో ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీలు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సదస్సు

● ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి







ఎల్బీనగర్, జనవరి 27 (నగర నిజం): తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డీలర్ల సమస్యల పరిష్కార లక్ష్యంగా మంగళవారం ఎల్బీనగర్లోని కె.కె గార్డెన?లో రాష్ట్రస్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి "సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు" అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, "స్థానిక శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి," "సామ రంగారెడ్డి ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్," హాజరయ్యారు. ఈ సందర్భంగా "ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి" మాట్లాడుతూ, డీలర్లు ఐక్యంగా ఉండి తమ సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. డీలర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. "ఎంపీ ఈటల రాజేందర్" మాట్లాడుతూ, డీలర్లు ప్రతి గ్రామంలో ప్రజలకు ఇంటి బంధువుల్లా సేవలందిస్తున్నారని, గ్రామ స్థాయిలో నూటికి 80 శాతం ప్రజలతో వారికి నేరుగా సంబంధం ఉంటుందని తెలిపారు. తాను పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో డీలర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించానని గుర్తు చేశారు. ప్రస్తుతం కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా డీలర్లకు సంబంధించిన సమస్యలను పార్లమెంట్?లో ప్రస్తావించి, అవసరమైన సౌకర్యాలు అందేలా కృషి చేస్తానని చెప్పారు. డీలర్లు కోరుతున్న కమిషన్లు, గౌరవ వేతనాలు అందే విధంగా తన సాయశక్తులా ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. ఈ సదస్సులో రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో విజయలక్ష్మి డీలర్ మరణించిన ఎడల వారి కుటుంబ సభ్యులకు 21 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాము, అదేవిధంగా సరూర్నగర్ పరిధిలో డీలర్లు ఎవరు మరణించిన వారి కుటుంబానికి ఈ విధంగా ఆర్థిక సాయం అందజేయాలని సూచించాముఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వైకుంఠం గుప్తా, జెనర్ సెక్రటర్ ఆవుల సంజీవరెడ్డి, కోశాధికారి పరిపెల్లి నాగరాజు, నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మల్లికార్జున్ గౌడ్ జి ఎస్ నందన్నా అమురఇంద్రసేన రెడ్డి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పూస్తే శ్రీకాంత్, మురళి మోహన్ 33 జిల్లాల అధ్యక్షులు పండాల రాజశేఖర్ గౌడ్, శ్రీకాంత్ గుప్తా, సంపత్, రాంప్రకాష్ రెడ్డి, వివేక్, పవన్, రమేష్ ముదిరాజ్, వరుణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలి

● పోల్కంపల్లి గ్రామ సర్పంచ్ గుండ్ల కొండల్ గౌడ్



ఇబ్రహీంపట్నం, జనవరి 27 ( నగరనిజం ) : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని సర్పంచ్ కొండల్ గౌడ్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి అనుబంధ గ్రామమైన ఎండ్లగూడకు చెందిన మాచర్ల యాదయ్య - మరియ మునగనూరి అశోక్ ( సిఆర్పి ) తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్, టీ - షర్ట్స్, ప్యాంట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండల్ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ప్రభుత్వ బడులకు చేయూత నివ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు. అనంతరం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్, వార్డు సభ్యులు మమత, మనోరమ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, ఉపాధ్యాయులు నర్సింహ, అంగన్వాడి టీచర్ శోభ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ వనజ, తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం

28 బుధవారం,జనవరి,2026

# బి.యన్ రెడ్డి నగర్ డివిజన్‌లో సిసి రోడ్ల నిర్మాణం

**ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో పాల్గొన్న కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**





ఎల్బీనగర్, జనవరి 27 (నగర నిజం) బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధిలో భాగంగా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమాల్లో జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో రోడ్ల అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యుల సమక్షంలో ప్రారంభించారు. వివరాలు ఇలా ఉన్నాయి: వైదేహి నగర్ కాలనీలో రూ. 83 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన సిసి రోడ్లను కార్పొరేటర్ ప్రారంభించారు. సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేజ్ 1లో రూ. 19.50 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీపురం కాలనీలో రూ. 37 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్?ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు దశలవారీగా ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, శంకుస్థాపన చేసిన పనులు త్వరలోనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, ముత్యంరావు, శ్రీధర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పద్మా రెడ్డి, వెంకట్రాం రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు విటల్ రెడ్డి, చంద్రయ్య, పురుషోత్తం రెడ్డి, శిరీష్, రాజేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, దయాకర్, సత్యనారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరహరి, నరేష్, భరద్వాజ్, పర్వతాలు, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రావు, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, కిషన్ రావు, శివరామ ప్రసాద్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ సహా పలువురు పార్టీ నాయకులు, స్థానికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

- **జనవరి 28 నామినేషన్‌లు ప్రారంభం**
- **నామినేషన్‌లకు గడువు -- జనవరి 30**
- **నామినేషన్ ల స్క్రూటినీ -- జనవరి 31,నామినేషన్ లు ఉపసంహరణ**
- **ఫిబ్రవరి 3,పోలింగ్ -- ఫిబ్రవరి 11,కౌంటింగ్**
- **పోలింగ్ టైమ్ -- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు.**




హైదరాబాద్ జనవరి 27 (నగరనిజం న్యూస్ ); : తెలంగాణలో మున్సిపల్? ఎన్నికల షెడ్యూల్? విడుదలైంది. రాష్ట్రంలోని ఏడు నగరపాలక సంస్థలు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్? రాణికుముదిని సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించారు. అనంతరం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. షెడ్యూల్ విడుదలతో తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్? అమల్లోకి వచ్చింది. ఈ నెల 28 వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 30వ తేదీతో నామినేషన్ల స్వీకరణకు గడువు ముగియనుంది. ఈ నెల 31న స్క్రూటినీ నిర్వహించి పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడించనున్నారు. ఫిబ్రవరి 1న తిరస్కరణకు గురైన నామినేషన్?లపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 3వ తేదీ నామినేషన్?ల ఉపసంహరణకు తుదిగడువు. అదేరోజు అభ్యర్థులు తుది జాబితా ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 52 లక్షల 43 వేల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు.

- **ఇదీ షెడ్యూల్**

నామినేషన్‌లు ప్రారంభం -- జనవరి 28,నామినేషన్ లకు గడువు -- జనవరి 30,నామినేషన్ ల స్క్రూటినీ -- జనవరి 31,నామినేషన్ లు ఉపసంహరణ -- ఫిబ్రవరి 3,పోలింగ్ -- ఫిబ్రవరి 11,కౌంటింగ్ -- ఫిబ్రవరి 13,పోలింగ్ కేంద్రాలు -- 8,195,పోలింగ్ టైమ్ -- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు.

# మోక్ష లింగేశ్వర స్వామి దేవాలయంలో శివస్వాములకు అన్నప్రసాద వితరణ



చౌటుప్పల్ జనవరి 27 (నగర నిజం) :చౌటుప్పల్ పట్టణం వలిగొండ రోడ్ లో గల శ్రీ మోక్ష లింగేశ్వర స్వామి దేవాలయంలో శివ స్వాములకు మాటూరి శంకర్ నందిని ల సహకారం తో శివ స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది.అనంతరం అన్న దాతలు మాట్లాడుతూ శివ స్వాములకు అన్నదాన వితరణ కార్యక్రమం చేయడం మా పూర్వ జన్మ సుకృతం అని అది మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు వీరమల్ల దాసు గౌడ్, సన్నిధానం గురుస్వామి ఆదిమూలం శంకర్,గురుస్వాములు జోలు శంకరయ్య,దోటి రమేష్,అన్నమోని శ్రీకాంత్,కుక్కల నరసింహ, తీగుళ్ల వెంకటేష,కొయ్యడ కృష్ణ, దేశగోని వెంకన్న, శ్రీధర్, శివ స్వాములు శివాజీ, శివమణి,విగ్నేష్, నరసింహ,శివ, ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శాస్త్రి,శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవ ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్ ల పంపిణి



చౌటుప్పల్ జనవరి 27 (నగర నిజం) :భద్రతలో భాగంగా వాహన దారులకు ఉచితంగా లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో బొబ్బిళ్ళ మురళి ఆర్థిక సహకారంతో హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం చౌటుప్పల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాసు జగన్నాథం, ప్రధాన కార్యదర్శి అతార్ పాషా,డిసి నెంబర్స్ గోష్క కరుణాకర్, ఉప్ప ఆంజనేయులు, కాసుల వెంకటేశం, వనం రాజు, సూరోజు సత్యనారాయణ, చింతల ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ సైదిరెడ్డి, ఏఎస్ఐ కాంట్రగడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్ మాట్లాడుతూ వాహన దారులు కచ్చితంగా భద్రత ప్రమాణాలు పాటించి రోడ్డుపై ప్రయాణం చేయాలని ముఖ్యంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపద్దని తెలియజేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం ప్రాణహాని అని తెలియజేశారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడంలో ముందున్న లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ సభ్యులను అభినందించారు. ముఖ్యంగా ఈ యొక్క కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించిన బొబ్బిళ్ళ మురళి కి అభినందనలు తెలిపారు.

# సంప్రదాయాల పతనం జగ్గారెడ్డి వ్యాఖ్యలు రాజకీయ వేదికను కదిలించాయి




కుత్బుల్లాపూర్, 27 జనవరి (నగర నిజం ప్రతినిధి):“గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ మర్యాదలు కోల్పోతున్నాయి” అని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తీవ్రంగా వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం తర్వాత నెహ్రూ, ఇందిరా, రాజీవ్, సోనియా గాంధీలు పాటించిన రాజకీయ సంప్రదాయాలు ఇప్పుడు కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.“ప్రధాని జెండా ఎగరేస్తే, ప్రతిపక్ష నాయకుడు ముందు వరుసలో కూర్చోబెట్టే సంప్రదాయం ఉండేది. కానీ ఈసారి రాహుల్ గాంధీని మూడో వరుసలో కూర్చోబెట్టి అవమానపరిచారు. ఇది ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే చర్య” అని అన్నారు.మరింతగా, “రాహుల్ గాంధీకి ఇవన్నీ పెద్దగా పట్టవు. ఎందుకంటే ప్రధాని పదవి పుట్టిందే రాహుల్ గాంధీ ఇంట్లో. మోదీ ఇంట్లో ప్రధాని పోస్టు పుట్టలేదు. రాహుల్ గాంధీ కుటుంబం దేశానికి న్యాయపాలన అందించింది” అని పేర్కొన్నారు.“సింహానికి సింహాసనం అవసరం లేదు. రాహుల్ గాంధీ సింహం లాంటి వ్యక్తి –ఎక్కడ కూర్చున్నా అదే సింహాసనం. కానీ మోదీ సింహాసనం మీద కూర్చున్నా ఆ స్థాయికి తగ్గ ప్రవర్తన కనిపించడం లేదు” అని ఆయన విమర్శించారు.“ఇందిరా, రాజీవ్ గాంధీ వాజ్?పేయి, అద్వానీ లాంటి ప్రతిపక్ష నేతలకు ముందువరుసలో గౌరవం ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ధర్మం, పద్ధతి అన్నవి మాటల్లోనే మిగిలిపోయాయి” అని అన్నారు.“ప్రజలు బీజేపీకి మంచి పాలన ఇవ్వమని అధికారం ఇచ్చారు కానీ రాజకీయ కుట్రలకు కాదని” జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.“ప్రధానులు వస్తారు పోతారు కానీ చరిత్రను ఎవరూ కాలరాయలేరు” అంటూ ఆయన వ్యాఖ్యలతో సభలో చప్పట్లు మార్మోగాయి.

# కోనాయిపల్లిలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరిక



మేడ్చల్ జనవరి 27 (నగర నిజం)ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు లో గల కోనాయిపల్లి గ్రామంలో మంగళవారం రోజు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఎమ్మెల్యే మల్లారెడ్డి. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి, మైసిరెడ్డిపల్లి, నూతన్ కల్ 22వ వార్డుకు నిశితారెడ్డిని బీఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా పోటీకి దించనున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో.కోనాయిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంపై మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, మేడ్చల్ ఆర్టీసీ డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. అలాగే గ్రామంలోని యువత కోసం ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చామకూర మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, డబిల్ పూర్ పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ సురేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి, రాజమల్లారెడ్డి, జీవన్, యునిస్ పాషా , సంజీవ,నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంటోన్మెంట్ ఎం.ఎల్. ఏ. గణేష్ రిలే నిరాహార దీక్షకు లోకసత్తా పార్టీ సంఘీభావం




హైదరాబాద్ జనవరి 27 (నగరనిజం న్యూస్);సికింద్రాబాద్ కాంటోన్మెంట్ లో గల పౌర నివాస ప్రాంతాలను గ్రేటర్ హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విలీనం చేయాలని స్థానిక ఎం.ఎల్. ఏ. శ్రీగణేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేశారు. 7వ రోజున లోకసత్తా పార్టీ రాష్ట అధ్యక్షులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ పౌర నివాస ప్రాంతంలో నాలుగు లక్షల మంది పౌరులు నానా యాతన పడుతున్నారని ఇక్కడి స్థానిక పౌర సమస్యల పరిష్కారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో కాకుండా కేంద్ర రక్షణ శాఖ పరిధిలో ఉండడంతో మౌలిక వసతుల కల్పన,రోడ్లు, మంచినీరు, డ్రైనేజ్, ఇంటి నిర్మాణానికి అనుమతులు వంటి ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోక పౌరులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం గజెట్ నోటిఫికేషన్ జారీచేసినా రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం లేదని ప్రకటించినా తాత్సారం దేనికని ఆయన సూటిగా ప్రశ్నించారు. విలీన ప్రక్రియ కాంటోన్మెంట్ ప్రజల న్యాయమైన డిమాండ్ మరియు ప్రజాస్వామిక హక్కు అని తుమ్మనపల్లి స్పష్టం చేశారు. ఇంకా ఈ నిరాహార దీక్షలో ఉపాధ్యక్షులు నందిపేట రవీందర్, కార్యదర్శులు మల్లాది కిషోర్, శివరామ కృష్ణ, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ 93వ జయంతి సందర్భంగా జాగృతి నాయకులు నివాళ్ళు




హైద్రాబాద్ జనవరి 27 (నగరనిజం న్యూస్ );తెలంగాణ ఉద్యమకారులు ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ 93వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జాగృతి నాయకులు నివాళ్ళు అర్పించారు.తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో ఆయన పాత్రను స్మరించుకున్నారు.. కార్యాలయంలో జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రూప్ సింగ్, సీనియర్ నాయకులు ఇస్మాయిల్, శ్రీకాంత్ రావు, అర్చనా సేనాపతి, శ్రీకాంత్ గౌడ్, లోక రవిచంద్ర, అనితా చౌదరి, నిట్టూరి రాజు తదితరులు పాల్గొన్నారు


# డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగింది

- **జిహెచ్ఎంసి ఎన్నికల పై ఎంపీ ఈటల రాజేందర్**



హైదరాబాద్ జనవరి 27 (నగరనిజం న్యూస్ ); జిహెచ్ఎంసి డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు.జిహెచ్ఎంసి డివిజన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి.ఒక దగ్గర 82 వేలు ఉంటే మరో దగ్గర 12 వేలు జనాభా మాత్రమే ఉంది. ఇది ఆశాస్త్రీయంగా ఉంది. రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని కాకుండా ప్రజల సౌకర్యార్థం 30 వేలు ఒక్కొక్క కార్పొరేటర్ కి సమానంగా డిస్ట్రిబ్యూట్ చెయ్యాలని,.పారదర్శకత్వంతో రిజర్వేషన్ కూడా కేటాయించాలని డిమాండ్ చేసారు .స్థానిక సంస్థలు బలోపేతం కాకుండా వాటిల్లో పరిపాలన లేకుండా కేవలం రాష్ట్ర ప్రభుత్వం వ్యవస్థ నడుపుతామంటే అది వెర్రి బాగులతనం అవుతుంది.ఇలాంటి నిర్ణయం తీసుకునేటప్పుడు కనీసం పార్టీలతో ప్రజాప్రతినిధులతో చర్చలు జరపాలి. నాకే అన్నీ తెలిసినట్టు రేవంత్ రెడ్డి సర్కారు చేస్తుంది ఇది మంచి పరిణామం కాదు. రాజకీయ లబ్ధికోసం చిల్లర రాజకీయాల కోసం విభజన చేయవద్దని హితవు పలికారు.

# రాజ్యాంగని అవమాన పరిచే విధంగా రామారావు డ్రామా కంపెనీ డ్రామా చేసింది



హైదరాబాద్ జనవరి 27 (నగరనిజం న్యూస్);రాజ్యాంగని అవమాన పరిచే విధంగా బీఆర్ఎస్ భవన్ లో రామారావు డ్రామా కంపెనీ డ్రామా చేసిందని టీపీసిసి వైస్ ప్రెసిడెంట్ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం ఏ ఫహీమ్ విమర్శించారు.గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ లోక్ సభ, రాజ్యసభ ప్రతిపక్ష నేతలను, స్పీకర్ ని, సిఎం అవమాన పరిచే విధంగా చేశారు రాజ్యాంగని అవమాన పరిచే విధంగా డ్రామా చేసిన మీరు నైతిక విలువల గురించి మాట్లాడుతున్నారా...! అని దుయ్య బట్టారు.గతంలో ఇతర పార్టీ లో గెలిచిన వారిని మీ పార్టీ లోకి ఎలా తీసుకున్నారు.తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ వ్యతిరేకి..అలాంటి వ్యక్తికి వేరే పార్టీ లో నుండి తీసుకొని మంత్రి పదవి ఇచ్చింది మర్చిపోయ్యరా.పీసీసీ గా ఉన్నప్పుడు రేవంత్, కోదండరాం ఇంటికి వెళ్ళి తలుపులు పగలగొట్టి అరెస్ట్ చేసిన్నప్పుడు ఏమైంది మీ విలువలు...ముమ్మాటికీ బీఆర్ఎస్ దళిత వ్యతిరేకి, దళిత ద్రోహులు..దళితుడిని సిఎం చేస్తా అన్నారు.మూడేకరాల భూమి ఇవ్వలేదు, నేరెళ్ల ఘటన మర్చిపోయారా..స్పీకర్ ఎంతో మంచి వ్యక్తి దళిత సామజికవర్గానికి చెందిన వ్యక్తి ని రాజ్యాంగ బద్ద పదవిలో ఉన్నవరని అవమాన పరిచే విధంగా డ్రామా చేశారు.నైతిక విలువ గురించి మాట్లాడాలి అంటే చర్చకు రండి...నకిలీ నోట్లు పట్టు పడ్డ వ్యక్తి(ప్రధని రామ్మోహన్ ) కి పదవి ఇచ్చారు అప్పుడు మీ నైతిక విలువలు ఎక్కడికి పొయ్యాయి.టిల్లు, డ్రామా రావు నీకు నైట్ తిరిగే అలవాట్లు ఉన్నాయి.మంత్రిగా ఉన్నప్పుడు ఫిల్మ్ నగర్ లో తిరిగి డ్రామాలు వేయడం నేర్చుకున్నావుఇంకా ఆది మర్చిపోలేదు అందుకే ఇలాంటి డ్రామాలు వేస్తున్నావని అన్నారు..బిడ్డ కేటీఆర్ గుర్తు పెట్టుకో ఒక మొగోడు దావోస్, న్యూ యర్క్ లో చూస్తున్నాడు.ఆ మొగోడు త్వరలోనే వస్తాడు నీ డ్రామాలకు ఒక క్లైమాక్స్,ఎండ్ ఇస్తారు..పార్టీ లో చర్చించి స్పీకర్ పై డ్రామా వేసినందుకు ఎలా ముందుకి వెళ్ళలో నిర్ణయం తీసుకుంటామన్నారు.

నగరనిజం



# రాజ్యాంగం ఇచ్చిన ప్రతిఫలాలను సుదీర్ఘకాలం బీసీలు పొందలేకపోయారు

- తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి



హైదరాబాద్ జనవరి 27 (నగరనిజం న్యూ స్); రాజ్యాంగం ఇచ్చిన ప్రతిఫలాలను సుదీర్ఘకాలం బీసీలు పొందలేకపోయారని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి అన్నారు. ఈనెల 29న కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణన పై నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంపై తెలంగాణ జాగృతి కార్యాలయం లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో మాట్లాడారు. 45 ఏళ్లు పోరాటం చేస్తే మండల్ కమిషన్ వచ్చాక బీసీలకు రిజర్వేషన్లు వచ్చాయి. ఆ తర్వాత అంత పెద్ద స్థాయిలో బీసీల కోసం జరుగుతున్న కార్యక్రమం బీసీ కులగణన. ఎంతో మంది బీసీ నాయకులు విస్తృతంగా ఉద్యమాలు చేస్తే కేంద్రం బీసీ కులగణనకు అంగీకరించింది. కేంద్రం చేపట్టబోయే 33 అంశాల్లో కులగణనన కూడా ఒక అంశంగా ఉందన్నారు. ఐతే తెలంగాణలో మాత్రమే కాకుండా మొత్తం దేశ వ్యాప్తంగా ఉన్న ఓబీసీలకు న్యాయం జరగాల్సిన అవసరముందని, ఏ కులానికి కూడా అన్యాయం జరగకుండా పకడ్బందీగా కులగణన జరపాలన్నారు. గతంలో ఒకసారి కులగణన చేపట్టినప్పటికీ అది బయటకు కూడా రాలేదు. దేశ వ్యాప్తంగా ఒకే కులానికి చెందిన వారు చాలా పేర్లతో ఉంటారు. కులగణన చేపట్టేందుకు వెళ్లిన వారికి అవగాహన లేకుంటే ఆయా కులాలకు అన్యాయం జరుగుతుంది. ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి వలస వచ్చిన కులాలకు కూడా న్యాయం జరగాలి. ఒక సామాజిక పరిస్థితులుంటే కులాలపై అధ్యయనం చేసి వారిని గ్రూప్ గా చేయాలి. వీటన్నింటినీ సక్రమంగా నిర్వహించాలంటే సమగ్రంగా ఒక విధానాన్ని రూపొందించాల్సి ఉందన్నారు. బీసీల ఆకాంక్షలకు అనుగుణంగా మొదటిసారి కులగణనన జరుగుతుంది.కనుక బీసీ మేధావులు, ప్రొఫెసర్లు, కుల సంఘాల నాయకులు, మేధావులు ఈ కులగణన సక్రమంగా జరిగేలా తమ అభిప్రాయాలు చెప్పాల్సి ఉంది. ఈ నెల 29 న కవిత గారి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నాం. చాలా మంది బీసీ నాయకులు, కుల సంఘాలు, ప్రొఫెసర్లు, రీసెర్చ్ విద్యార్థులను ఆహ్వానించాం. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

# ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అవమానించాలనే మూడో వరుసలో కూర్చోబెట్టారు

- కుట్ర పూరితమైన అవమానాలికి పాల్పడ్డ బీజేపీ ప్రభుత్వం
- మోదీ సింహాసనం మీద కూర్చుంటే నే...ప్రధాని అంటారు
- రాహుల్ సింహం .. సింహం కి సింహాసనం అవసరం లేదు.
- సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం
- ప్రియాంక గాంధీ చిరుత పులి పార్లమెంట్ లో మోదీ నీ పులిలా వెంటాడింది
- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి




హైదరాబాద్ జనవరి 27 (నగరనిజం న్యూస్ ); రాహుల్ గాంధీ సింహం లాంటి వాడు..ప్రియాంక గాంధీ చిరుత పులి లాంటి నాయకురాలు ఐనప్పటికీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అవమానించాలనే మూడో వరుసలో కూర్చోబెట్టింది బీజేపీ ప్రభుత్వం ఇది కుట్ర పూరితమైన అవమానాలికి పాల్పడ్డదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ బీజేపీ కి ప్రజలు.. ప్రజా పాలన చేయండి అని అధికారం ఇచ్చారు... కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని రాజకీయంగా టార్గెట్ చేయమని కాదన్నరు. మోదీ సింహాసనం మీద కూర్చుంటే నే ప్రధాని అంటారు.కానీ రాహుల్ గాంధీ ఎక్కడ కూర్చున్నా..అది సింహాసనమే వాజ్ పాయి.. అద్వానీ లాంటి వాళ్లను ప్రతిపక్ష నాయకుడిగా గౌరవించారు ఇందిరాగాంధీ కానీ మోదీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అవమానించడమే పనిగా పెట్టుకున్నారు కాంగ్రెస్ పార్టీ ఈ దేశంలోమంచి సాంప్రదాయాలు ప్రజలకు అందించిందికానీ బీజేపీ సాంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని నిప్పులు చెరిగారు. బీజేపీ ధర్మం అంటారు కానీ పాటించరు జాతీయ కాంగ్రెస్ పార్టీ పాటిస్తుంది . గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజకీయ సంప్రదాయం ఎలా ఉండేది..? ఇప్పుడు ఎలాంటి సంప్రదాయం వచ్చింది..? . స్వాతంత్రం వచ్చిన తర్వాత.. నెహ్రూ..ఇందిరా గాంధీ... రాజీవ్ గాంధీ... సోనియా గాంధీ లు సంప్రదాయాలు పాటించారు. ప్రధాని జెండా ఎగరేస్తే.. ప్రతిపక్ష నాయకుడు ముందు వరుసలో కూర్చోబెట్టేవారు. అది రాజ్యాంగం ఇచ్చిన మర్యాద... ప్రజలు ఇచ్చిన హక్కు . 26 జనవరి వేడుకల్లో రాహుల్ గాంధీని మూడో లైన్ లో కూర్చోబెట్టి అవమాన పరిచారు . బీజేపీ ప్రవర్తన ప్రజలు గమనించాలి . మోదీ ప్రభుత్వం సాంప్రదాయాలు పక్కన పెట్టింది రాహుల్ గాంధీ ఏం ఫీల్ కారు.. ఎందుకు అంటే రాహుల్ గాంధీ ఇంట్లోనే ప్రధాని పోస్ట్ పుట్టిందిమోదీ ఇంట్లో ప్రధాని పోస్ట్ పుట్టలేదు ప్రధాని పోస్టు పుట్టిందే రాహుల్ గాంధీ ఇంట్లోన్యాయమైన పాలన...పేదలకు అండగా ఉండే పాలన.. అందించింది రాహుల్ గాంధీ కుటుంబం.ఐదో వరసలో కూర్చోబెట్టినా... రాహుల్ గాంధీ ఏం ఫీల్ కారు 47 ఏండ్లు రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని పాలించిందిపద్ధతి లేని పాలన.. కనపడుతుందిరాహుల్ గాంధీ ఆలోచన... మాట..ప్రవర్తన అంతా సింహం లాగ ఉంటుందిసింహం కి సింహాసనం అవసరం లేదు..సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనంమోదీ సింహాసనం మీద కూర్చుంటే నే...ప్రధాని అంటారుప్రియాంక గాంధీ పార్లమెంట్ లో మోదీ నీ పులి లెక్క వెంటాడింది బీజేపీ నీ దేశ ప్రజలు మంచి పాలన ఇవ్వండి అని అధికారం ఇచ్చారు కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని అధికారం ఇవ్వలేదు ప్రజలురాహుల్ గాంధీ కుటుంబం పై రాజకీయంగా కుట్రలు చేయడం మానుకోండివాజపేయి లాంటి వాళ్ళు పార్లమెంట్ లో ఉండాలి ..ప్రతిపక్షం సభలో ఉంటేనే లోటుపాట్లు తెలుస్తాయి అని ఇందిరాగాంధీ గౌరవం ఇచ్చేదివాజ్ పాయి.. అద్వానీ లాంటి వాళ్లకు ముందు వరుసలో కూర్చోబెట్టి మర్యాద ఇచ్చింది ఇందిరా.. రాజీవ్ గాంధీ..ఎందుకు సంప్రదాయాలు పక్కన పెడుతున్నారుఇప్పుడున్న జనరేషన్ కి ఏం చెప్పదలచుకుంటున్నారుధర్మం అంటారు..దాన్ని పాటించరుదేవుడు అంటారు.. పద్ధతులు పాటించరుప్రధాన మంత్రులు వస్తారు పోతారు కానీ చరిత్రను కాలరాయలేరుఒక్క నిజాం ను వదిలేసి... మిగిలిన నిజాం నవాబులను ప్రజలు గుర్తు చేసుకుంటారుబీజేపీ ఎంత సేపు ప్రజల్లోకి చెడును ఎలా జొప్పించాలి అనేది చూస్తుందిప్రజలను ట్రాప్ చేయడం ఎలా అనేదే బీజేపీ పాలసీ..అంతకు మించి ఏం లేదు

# రాష్ట్రంలో నేరగాళ్ల విచ్చల విడితనం పెరిగిపోయింది: కవిత




హైదరాబాద్(నిజామాబాద్)జనవరి (నగరనిజం న్యూస్ ); ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి ముఠాలకు భయం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత విమర్శించారు. అబ్కారీ సిబ్బంది వద్ద ఆయుధాలుంటేనే స్మగ్లర్లకు భయం ఉంటుందని అన్నారు. నిజామాబాద్ లో గంజాయి ముఠా చేతిలో గాయపడిన కానిస్టేబుల్ సౌమ్య నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స తీసుకుంటున్న సౌమ్యను కవిత పరామర్శించి.. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. ఆబ్కారీ, అటవీశాఖ సిబ్బందికి మళ్లీ ఆయుధాలు ఇవ్వాలని, రాష్ట్రంలో నేరగాళ్ల విచ్చల విడితనం పెరిగిపోయిందని మండిపడ్డారు. మాజీ సిఎం కెసిఆర్ ను ఉద్యమకారులు, ప్రజలకు దూరం చేసింది మాజీ ఎంపి సంతోషేనని.. సంతోష్ రావు వల్లే గద్దర్ లాంటి వాళ్లు ప్రగతిభవన్ గేట్ బయట ఉండాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి గూఢచారి సంతోష్ రావు అని.. సంతోష్ రావుకు శిక్ష పడుతుందనే నమ్మకం లేదని పేర్కొన్నారు. సిట్ పిలవడం సరే కానీ.. ఏం శిక్షలు పడతాయో చూడాలని అన్నారు. ఫాంహౌస్ లో మాజీ సిఎం కెసిఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారం రేవంత్ కు చేరవేసేది సంతోష్ రావు అని.. బిఆర్ఎస్ లో ఎందరో నేతల కన్నీళ్లకు కారణం సంతోష్ రావేనని అన్నారు. బిఆర్ఎస్ నుంచి ఈటల రాజేందర్ సస్పెన్షన్ కు కారణం సంతోష్ రావేనని, సంతోష్ రావు లాంటి వ్యక్తికి అనుకూలంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ లు పెట్టడానికి బిఆర్ఎస్ శ్రేణులు గమనించుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని, ఫోన్ ట్యాపింగ్ కేసు నుంచి తన గూఢచారిని రేవంత్ కాపాడుకుంటారని జోష్యం చెప్పారు. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కవిత కోరారు.

# మోగిన బల్దియా నగరా...!

- ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఎన్నికల కమిషన్
- కలెక్టర్లు, ఎస్పీలు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎన్నికల కమిషన్
- అమలులో ఎన్నికల కోడ్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 27 నగర నిజం :మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని. నామినేషన్ స్వీకరణ జనవరి 28 వ తేదీ నుండి జనవరి 30వ తేదీ వరకు మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు రెండవ సాధారణ ఎన్నికలు – 2026రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్లకు సాధారణ ఎన్నికలు--2026 నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూల్?ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లు, సంబంధిత అధికారులతో ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్ పి స్నేహ మెహ్రా, స్థానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, తాండూర్, వికారాబాద్, కోడంగల్ , పరిగి మున్సిపల్ కమిషనర్లు ,సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ మేరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చినట్లు తెలియజేయడమైనది.

- **ఎన్నికల షెడ్యూల్ ముఖ్యాంశాలు:**

నామినేషన్ల స్వీకరణ ప్రారంభ తేదీ: 28.01.2026 (బుధవారం)
(ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)లి
నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30.01.2026 (శుక్రవారం)
(సాయంత్రం 5.00 గంటల వరకు)
నామినేషన్ల పరిశీలన తేదీ: 31.01.2026 (శనివారం)
(ఉదయం 11.00 గంటల నుండి)
చెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా ప్రచురణ : 31.01.2026 (శనివారం)
(పరిశీలన పూర్తయిన వెంటనే)
అప్పీల్ దాఖలు చేసుకునే చివరి తేదీ: 01.02.2026 (ఆదివారం)(సాయంత్రం 5.00 గంటల వరకు)
అప్పీల్స్ పరిష్కార తేదీ: 02.02.2026 ( సోమవారం)
(సాయంత్రం 5.00 గంటలకు ముందు)
నామినేషన్ ఉపసంహరణకు చివరి తేదీ: 03.02.2026 ( మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల వరకు)
తుది అభ్యర్థుల జాబితా ప్రచురణ: 03.02.2026 (మంగళవారం)
(మధ్యాహ్నం 3.00 గంటల తర్వాత)
పోలింగ్ తేదీ: 11.02.2026 (బుధవారం)
(ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు)
రీ–పోల్ (ఉండినట్లయితే): 12.02.2026 (గురువారం)
లిఓట్ల లెక్కింపు తేదీ: 13.02.2026 (శుక్రవారం)
(ఉదయం 8.00 గంటల నుండిలి )

ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల ప్రకారం ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, అధికారులు , ప్రజలు సంపూర్ణ సహకారం అందించి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత మున్సిపాలిటీలకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (వీజజ) తక్షణమే అమల్లోకి వచ్చింది.ఎంసీసీ అమలులో ఉన్న కాలంలో ఎలాంటి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు అధికారులు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఉన్న అన్ని రాజకీయ బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు, ఫోటోలు, ఇతర అభ్యంతరకరమైన ప్రచార సామగ్రిని వెంటనే తొలగించాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించనైనది.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి 25 కేజీ బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జనవరి, 27,( నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 5వ వార్డుకు చెందిన దుర్గి చెక్పోస్ట్ నరసయ్య కుమారుడు దుర్గి ప్రశాంత్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద నరేష్ యాదవ్. వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం, 3500 నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ గజ్వేల్ నరసింహులు ,మామిడి సురేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పూదరి రాజలింగం, సంతోష్ యాదవ్, గజ్వేల్ సాయిలు , తిరుమలపురం పోచయ్య (బద్రి), రాజిరాజు, రాజిశ్రీను, నర్సి స్వామి, సోమ్ నరేష్, తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా తెలంగాణ పబ్లిక్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జనవరి, 27,(నగర నిజం): సిద్దిపేట పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) హాల్?లో తెలంగాణ పబ్లిక్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డి ఎం హెచ్ ఓ) డాక్టర్ ధనరాజ్ యూనియన్ క్యాలెండర్?ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో యూనియన్ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ మరింత ఉత్సాహంతో పనిచేసి జిల్లాను వైద్య రంగంలో ముందుంచాలని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా వైద్య సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి, శ్యాంసుందర్, విజయభాస్కర్, డిప్యూటీ డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు వినోద్ బాబ్జి, జిల్లా అధ్యక్షులు కాల్వ చక్రధర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు భాస్కర్, రాష్ట్ర నాయకులు భూంపల్లి రాజు, గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు ఆదిమూలపు నారాయణ, ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, ప్రచార కార్యదర్శి ఎన్. సురేష్ కుమార్, గజ్వేల్ డివిజన్ మహిళ అధ్యక్షులు జి.మంగ, డివిజన్ ఉపాధ్యక్షులు రవికుమార్, ముఖ్య సలహాదారు బి. శ్రీనివాస్, మహేందర్ ఫార్మసిస్ట్, వెంకటరమణ ఎంపీహెచ్వో, శ్యామల, సరస్వతి, అరుణ, సుజాత, స్వరూప రాణి, భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పోపా రాయికల్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు సన్మానం



రాయికల్, 27 జనవరి (నగర నిజం) :దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి ద్వితీయ స్థానం సాధించిన కడకుంట్ల అభయ్ రాజు, జగిత్యాల జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ అవార్డు పొందిన కట్కం ఉమాదేవి, జగిత్యాల జిల్లా వైద్యాధికారి చేతుల మీదుగా ఉత్తమ వైద్యురాలిగా ప్రశంసా పత్రం పొందిన కస్తూరి రేవతిని పోపా రాయికల్ తరపున స్థానిక మార్కండేయ దేవాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోపా రాయికల్ సంఘం అధ్యక్షుడు దాసరి రామస్వామి, ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేష్, ఉపాధ్యక్షుడు సామల గంగాధర్, కోశాధికారి దాసరి కృష్ణ హరి, మహిళా సంఘం అధ్యక్షురాలు స్వప్న, సంఘ సభ్యులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. వారి కృషి యువతకు ప్రేరణగా నిలవాలని వక్తలు తెలిపారు.

# ప్రభుత్వ మౌనంతో తూప్రాన్‌లో ప్రజాస్వామ్య హత్య

- లక్ష్మీ గణపతి దేవస్థానం ముసుగులో 100 ఏళ్ల ధర్మ సత్రం కూల్చివేత
- అధికారులు చూస్తూ ఉండగా జరిగిందా? లేక ప్రభుత్వ ఆశీర్వాదమేనా?
- గతం లో గ్రామ కంఠానికి చెందిన పిట్టల లచ్చి గోరి స్థలం మాయం,
- అవుసులోని కుంట కట్ట కూల్చివేత
- ఇతర గ్రామాల నుంచి వలస వచ్చిన వారి పెత్తనం ఏంటి?
- తూప్రాన్ ఊరోళ్ళు లేరా వలస జీవులదే రాజ్యమా?
- ఇలా అక్రమాలను అడ్డు కట్ట వేసేవారు ఎక్కడ?






మెదక్ బ్యూరో: నగర నిజం: తూప్రాన్ పట్టణంలో జరిగిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ధర్మ సత్రం కూల్చివేత ఘటన ఇప్పుడు నేరుగా ప్రభుత్వ వైఫల్యానికి, అధికార నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. దేవాలయ నిర్మాణం పూర్తయి ప్రారంభ దశలో ఉన్న వేళ, ప్రజా ఆస్తిని రాత్రికి రాత్రే కూల్చివేయడం ప్రభుత్వం చూస్తుండగానే జరిగిందా లేక రాజకీయంగా అనుమతించిన దాడేనా అనే ప్రశ్నలు ప్రజల్లో తీవ్రంగా ఉత్పన్నమవుతున్నాయి. ప్రజా ఆస్తుల రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే కదా ధర్మ సత్రం అనేది వ్యక్తిగత ఆస్తి కాదు. అది తూప్రాన్ పట్టణ ప్రజల సామూహిక ఆస్తి శతాబ్దాలుగా ప్రజల వినియోగంలో ఉన్న ధార్మిక-- సామాజిక కేంద్రంఅలాంటిది కూల్చివేతకు గురవుతుంటే మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, జిల్లా యంత్రాంగం ఏమి చేస్తున్నాయి అని ప్రజలు నిలదీస్తున్నారు. పర్మిషన్లు లేకుండానే కూల్చివేత ప్రభుత్వం ఎందుకు స్పందించలేదు ఈ ఘటనకు సంబంధించి మున్సిపల్ అనుమతులు లేవు నోటీసులు లేవు ప్రజాభిప్రాయం తీసుకోలేదు అంటే ఇది స్పష్టమైన చట్టవిరుద్ధ చర్య. అయినా ఇప్పటి వరకు పనులు నిలిపివేయలేదు. కేసులు నమోదు కాలేదు. బాధ్యులపై చర్యలు లేవుఇది ప్రభుత్వం పరోక్షంగా ఈ అక్రమానికి మద్దతిస్తున్నదా అన్న అనుమానాలకు తావిస్తోంది. మతాన్ని అడ్డం పెట్టుకుని భూదందా ప్రభుత్వం సహకరిస్తుందా

దేవాలయ పేరుతో ధర్మ సత్రం స్థలాన్ని కబ్జా చేసి షట్టర్లు నిర్మించి కమర్షియల్ ఆదాయం పొందాలని కోట్ల విలువైన స్థలంపై రాజకీయ ఆధిపత్యం సాధించాలనియత్నిస్తున్నారని గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇలాంటి ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం భూదందాదారులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టేనని సామాజిక వర్గాలు విమర్శిస్తున్నాయి. పేదలపై కఠినత్వం పెద్దలపై మౌనం ఇదేనా పాలన ఫుట్‌పాత్‌పై చిన్న వ్యాపారస్తులు దుకాణం పెట్టుకుంటే వెంటనే నోటీసులు బుల్డోజర్లు జరిమానాలు కానీ ప్రజా ఆస్తిని కూల్చివేస్తే మాత్రం ప్రభుత్వం నిమ్మకాయ నీళ్లు తాగుతోందా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది రెండు చట్టాల పాలనకు నిదర్శనమా అని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇది దేవాలయాలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందిదేవాలయాలు ధర్మానికి ప్రతీకలు. కానీ వాటి పేరుతో జరిగే అక్రమాలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయకపోతే ప్రజల్లో దేవాలయాలపై అనుమానం ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోవడం సామాజిక ఉద్రిక్తతలు తప్పవని మేధావులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమమే తూప్రాన్ పట్టణ ప్రజలు స్పష్టంగా హెచ్చరిస్తున్నారు. వెంటనే అన్ని పనులు నిలిపివేయాలి. ధర్మ సత్రం కూల్చివేతపై న్యాయ విచారణ జరపాలి. మున్సిపల్, రెవెన్యూ అధికారుల బాధ్యత నిర్ధారించాలి. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి లేకపోతే ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా రోడ్డెక్కి పోరాడతామని హెచ్చరిస్తున్నారు. ఇది దేవాలయాలకు వ్యతిరేక పోరాటం కాదు ప్రభుత్వ వైఫల్యానికి వ్యతిరేకంగా ప్రజల పోరాటం అని తూప్రాన్ వాసులు స్పష్టం చేస్తున్నారు.

# శ్రీ రామ్ నామ్ ఆరాధన మహిళా మండల్ ఆధ్వర్యంలో గోశాల ఉద్యోగులకు దుప్పట్లు పంపిణీ





థానే పహాడ్, 26, జనవరి (నగర నిజం) :శ్రీ రామ్ నామ్ ఆరాధన మహిళా మండల్ ఆధ్వర్యంలో సత్యభామ విశ్రామ్ సుందర్ గోశాలలో సేవలందిస్తున్న ఉద్యోగులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని గోశాల కార్మికులకు అవసరమైన సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గోశాలలో గోసేవ కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సత్యభామ విశ్రామ్ సుందర్ గోశాల కార్యర్త అభ్రీజిత్ భటేశ్ శర్మను లో ఫర్ కౌ సంస్థ జ్ఞాపిక చిహ్నంతో సన్మానించారు. అలాగే కృష్ణ గోపాల సేవా సమితి వనద్యాలయ విభాగం అధ్యక్షులు కపిల్ అగర్వాల్ మనోజ్ గుప్తా సమక్షంలో శ్రీ రామ్ నామ్ ఆరాధన మహిళా మండల్ అధ్యక్షురాలు సరస్వతి బాయి రాఠి కాంతా బాయి కాకడా లను స్మృతి చిహ్నాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి బాయి రాఠి కాంతా బాయి కాకడా ఓంప్రకాశ్ రాఠి గోవర్ధన్ రాఠి జయశ్రీ సుఖాని కాంతా బాయి కాంత్ బిహారి మంగళా రాఠి ఛాయా రాఠి లలితా టిబ్రేవాలా లతా బాయి దాస్రా పుష్పా బాయి వర్మ ప్రియా రాఠి పూజా బాయి దుర్గా శర్మ లీలావతి జోషి గీతా బాయి వర్మ పూజా బావా శరద్ బావా సీటు గోవింద్ రాఠి ఆనంద్ చోకాని గోపీ కిషన్ చోకాని పియూష్ జైన్ సందీప్ కుమార్ బోహ్రా తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాస్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరణ



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జనవరి, 27,(నగర నిజం ): గజ్వేల్ పట్టణంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, లైన్స్ క్లబ్ స్నేహ అధ్యక్షులు ఉప్పల మెట్టయ్య చేతుల మీదుగా త్వరలో నిర్వహించే గంప నాగేశ్వరరావు మోటివేషన్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా యువతి యువకులు వారి భవిష్యత్తు బంగారుమయం చేసుకోవాలని ఒక ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ఆధ్వర్యంలో ఈనెల 29,30 తేదీలలో ఉదయం 9 - 30 నుండి సాయంత్రం 4- 30 వరకు ప్రముఖ మోటివేషన్ స్పీకర్ లయన్ గంప నాగేశ్వరరావు తో పాటు పలువురు వక్తలు మోటివేషన్ క్లాస్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులు హాజరుకావాలని, ఇప్పటికే వివిధ కళాశాలల యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందని, విద్యార్థులతో పాటు ఉద్యోగస్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని, ఒక్క మీటింగ్ మీ జీవితాన్ని మారుస్తుందని ఈ అవకాశాన్ని గజ్వేల్ పరిసర ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, పరమేశ్వర చారి,నేతి శ్రీనివాస్ ,రామ్ పనిధర్ రావు, గుడాల రాధాకృష్ణ,మల్లేశం గౌడ్, డాక్టర్ కుమారస్వామి, దొంతుల సత్యనారాయణ,లక్ష్మణ్, సురేష్, సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు

# తారామతిపేట సబ్‌స్టేషన్ లో ఎల్‌సీలు రోడ్ల వద్ద చెట్ల తొలగింపు

అబ్దుల్లాపూర్ మెట్, 27, జనవరి (నగర నిజం) :తారామతిపేట 33/11 కిలోవోల్ట్ ఉపసబ్?స్టేషన్ నుండి ప్రసారం అయ్యే 11 కేవీ సాయి వికాస్ పారిశ్రామిక, 11 కేవీ సాధుపల్లి పారిశ్రామిక, 11 కేవీ సాధుపల్లి వ్యవసాయ మరియు 11 కేవీ జీూ గుప్తా ఫీడర్లు రోడ్ల మీదుగా వెళ్లే కారణంగా, ఈ ఫీడర్లపై చెట్లను తొలగించడం అవసరం ఏర్పడింది. దీనివల్ల సంబంధిత ఫీడర్లు రెండు సమయాల్లో తాత్కాలికంగా నిలిపివేయబడతాయి: ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు మరియు మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:00 వరకు. ప్రజలు తమ రోడ్ ప్రయాణాన్ని అనుకూలంగా ప్రణాళిక చేసుకోవాలని, తాత్కాలికంగా విద్యుత్ సరఫరా నిలిపివేతకు మన్నించమని సూచన చేయబడింది.

# తాండూర్ లయన్స్ క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో..

- శ్రీ సాయి దంత వైద్య కళాశాల వికారాబాద్ వారి సౌజన్యంతో
- శివం హై స్కూల్లో ఉచిత దంత వైద్య శిభిరం
- దంతాలు శుభ్రంగా ఉంటేనే, మన చిరునవ్వు అందం
- తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప






నగర నిజం తాండూర్ ప్రతినిధి జనవరి 27::శ్రీ సాయి దంత వైద్య కళాశాల, వికారాబాద్, ఉచిత దంత వైద్య శిభిరం లయన్స్ క్లబ్ తాండూర్ ఆధ్వర్యంలో..జిల్లాలోని తాండూర్ పట్టణం శివమ్ హై స్కూల్ లోనిర్వహించారు. ఈ సందర్భంగా 135 విద్యార్థులు, డాక్టర్స్ బృందం 14, లయన్స్ క్లబ్ సభ్యులు 13, మొత్తం 162 మంది ఉచిత దంత వైద్య శిభిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్. శరణు బసప్ప మాట్లాడుతూ.. ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకర మన్నారు. నోటి ఆరోగ్యం, మన మొత్తం ఆరోగ్యానికి చాలా ముఖ్యం అని.. పళ్లు బాగుంటేనే మనం ఆహా రాన్ని బాగా నమిలితినగలుగుతామని తెలిపారు. దంతాల సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే, అది చిగుళ్ల వ్యాధులు, దంతక్షయం, ఇతర ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని చెప్పారు. రోజూ రెండు పూటలా బ్రష్ చేయడం, తీపి పదార్థాలు తక్కువగా తినడం, ప్రతి ఆరు నెలలకు ఒకసారి డెంటల్ చెకప్ చేయించుకోవడం అవసరమని అన్నారు. దంతాలు శుభ్రంగా ఉంటేనే, మన చిరునవ్వు అందంగా ఉంటుందని తెలిపారు. అనంతరం అధ్యక్షులు ఆర్. శరణు బసప్ప పెళ్లి రోజు సందర్భంగా దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ గూలి రాణి, లయన్స్ క్లబ్ సహ కార్యదర్శి, స్కూల్ చైర్మన్‌గూలి శివకుమార్, సభ్యులు రమేష్ చంద్ర పండిట్, గౌరీ శంకర్, సల్ల దామోదర్, ఓం ప్రకాష్ సోమని, ఆర్ డి సోని. వై. గోపాల్ కృష్ణ, కల్వ రవిశంకర్, బోజి రెడ్డి, ఏల్ సంగప్ప, వై. బసనప్ప, కే. చంద్ర శేఖర్, కే. జయంత్, సాయి డెంటల్ కళాశాల పి ఆర్ ఓ రవీందర్ గౌడ్, డా. సంజయ్ వివేక్, డా. మనీషా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.







Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తెలంగాణ ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రంగా అవతరించే అవకాశాలు





గచ్చిబౌలి, 27, జనవరి (నగర నిజం) :తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రంగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ వెల్లడించారు. హైదరాబాద్ నగరం ఎలక్ట్రిక్ వాహన రంగానికి కీలక కేంద్రంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాల భారత్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్‌లో తొలిసారిగా ప్రారంభించిన ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీ స్థిరత్వ ఇంజినీర్ శిక్షణ కోర్సు పాఠ్యసామగ్రిని విడుదల చేశారు.కార్యక్రమంలో మాట్లాడిన నవీన్ మిట్టల్ ఎలక్ట్రిక్ వాహన విప్లవం ఇప్పటికే ప్రారంభమైందని చెప్పారు. ప్రజలు సాంకేతిక మార్పులను స్వీకరించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం వందల సంఖ్యలో ఎలక్ట్రిక్ బస్సులు, వేల సంఖ్యలో ఎలక్ట్రిక్ కార్లు రహదారులపై నడుస్తున్నాయని తెలిపారు. ఎక్కువ మైలేజ్, తక్కువ నిర్వహణ ఖర్చులు, పర్యావరణహిత లక్షణాలతో రాబోయే కాలంలో ఎలక్ట్రిక్ వాహనాలే రహదారి రవాణాలో ఆధిపత్యం సాధిస్తాయని పేర్కొన్నారు.దేశం ఎన్నో సంవత్సరాలుగా పెట్రోలియం ఆధారిత వాహనాలపై ఆధారపడటం వల్ల విదేశాల నుంచి భారీగా ఇంధన దిగుమతులు చేయాల్సి వస్తోందని అన్నారు. అంతర్జాతీయ పరిస్థితుల్లో మార్పులు దేశ ఆర్థిక వ్యవస్థపై భారంగా మారుతున్నాయని వివరించారు. సౌర విద్యుత్తు వంటి స్వచ్ఛమైన విద్యుత్తును వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్తులో సమాజం పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలను స్వీకరించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాల భారత్ డైరెక్టర్ జి రమేశ్వర్ రావు మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శాఖ కేంద్ర మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ వృత్తి విద్యా శిక్షణ మండలి అనుమతితో ఈ కోర్సును ప్రారంభించినట్లు తెలిపారు. ఇది భారత్‌లో తొలిసారి ప్రవేశపెట్టిన కోర్సు అని చెప్పారు.18 నుంచి 45 ఏళ్ల వయస్సు కలిగి యాంత్రిక, విద్యుత్, ఎలక్ట్రానిక్స్, రసాయన, పర్యావరణ ఇంజినీరింగ్ విభాగాల్లో బీటెక్ పూర్తి చేసినవారు లేదా చివరి సంవత్సరం చదువుతున్నవారు ఈ కోర్సుకు అర్హులని తెలిపారు. తరగతి బోధనలో 150 గంటల సిద్ధాంత పాఠాలు, 330 గంటల ప్రాయోగిక శిక్షణ, 120 గంటల ఉద్యోగ శిక్షణ ఉంటాయని వివరించారు.ఈ కోర్సు జాతీయ నైపుణ్య అర్హతల చట్రం ఆరో స్థాయికి అనుగుణంగా రూపొందించబడిందని తెలిపారు. ఇది పీజీ డిప్లొమా స్థాయికి సమానమని చెప్పారు. ఇరవై వేల రూపాయల ఫీజుతో బ్యాటరీ రకాలు, సాంకేతికత, పునర్వినియోగం, భద్రత, కార్బన్ క్రెడిట్ విధానాలు వంటి అంశాల్లో సమగ్ర శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇంజినీర్ల సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఉపాధి ఆధారిత ఆధునిక కోర్సులు ప్రవేశపెట్టడం దేశ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. కోర్సు సమన్వయ బాధ్యతలను పి సాయికిశోర్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వసవి మోటార్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.వివిధ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు, కళాశాల సిబ్బంది, విభాగాధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరగా విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.




# బచ్చన్ బేబీ కేర్ లో పిల్లలకు సంబంధించిన అన్ని రకాలైన వస్తువులు హోల్సేల్ అండ్ రిటల్లో లభ్యం



వనస్థలిపురం/నగర నిజం : వనస్థలిపురంలోని హుడా పార్క్, డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్ ఎదురుగా తాజ్ మటన్ షాప్ పక్కన ప్రొప్రైటర్లు మొహమ్మద్ అజాం, ముక్తార్ ఖురేషి, ఆదిల్ ఖురేషి నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన బచ్చన్ బేబీ కేర్ లో పిల్లలకు సంబంధించిన అన్ని రకాలైన వస్తువులు హోల్సేల్ అండ్ రిటల్లో లభిస్తున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వద్ద పుట్టిన పిల్లలను నుండి ఐదేళ్ల ఆడ, మగ పిల్లల వరకు అన్ని రకాలైన కిడ్స్ వేర్, డైపర్స్, వైప్స్, టాయ్స్, అన్ని రకాలైన బేబీ కేర్ ఐటమ్స్ మిల్క్ బాక్స్, పాలపీపలు, టవాల్సు, మసాజ్ ఆయిల్స్ బాడీ లోషన్, పౌడర్లు, బాడీ క్రీమ్, సబ్బులు, టోపీలు, బట్టలు, బెడ్ షీట్ కిట్, సాక్సులు, లేడీస్ పాడ్స్, మెహందీ, సెరలాక్ మంచి క్వాలిటీలో అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. ఉచిత హోమ్ డెలివరీ కూడా ఉందని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మీ పిల్లలకు సంబంధించిన బేబీ కేర్ ఐటమ్ ను కొనుగోలు చేయాల్సిందిగా కోరారు. మరిన్ని వివరాల కొరకు 9030843679, 9502695700 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా సూచించారు. ఇక్కడ పిల్లలకి సంబంధించిన అన్ని ఐటమ్స్ చాలా బాగున్నాయి అని మంచి క్వాలిటీ లో ఉన్నాయని మీరు కూడా ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి కొనుగోలు చేయాల్సిందిగా అక్కడికి వస్తున్న రెగ్యులర్ కష్టమర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# సల్మాన్ అలీ నుమైష్‌లో సజీవ సంగీత ప్రదర్శన




కుత్బుల్లాపూర్, 27 జనవరి (నగర నిజం ప్రతినిధి):నుమైష్-2026 యొక్క సాంస్కృతిక కార్యక్రమాల ఉప-కమిటీ సల్మాజషెన్ అలీను ఆహ్వానించి భారీ శ్రోతల కోసం ప్రత్యేక సజీవ సంగీత ప్రదర్శనను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం 28 జనవరి రాత్రి 7 నుండి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్?లోని లాన్స్ వద్ద నిర్వహించబడుతుంది.ప్రదర్శన వివరాల్లో తెలిపినట్లే, సల్మాన్ అలీ --- ఇండియన్ ఐడల్ సీజన్ 10 విజేత మరియు బాలీవుడ్ గాయకుడు --- తన హిట్ పాటలతో ప్రేక్షకులను మురిపించనున్నారు. నుమైష్-2026లో సాంస్కృతిక విందుగా భావింపబడుతున్న ఈ సంధ్యకి స్థానిక శ్రేణులే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా భారీ జనసంభారం చేరనుందని నిర్వాహకులు సూచించారు.కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల ఉప-కమిటీ కార్యక్రమ నిర్వహణ, సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. ప్రముఖుల, కళారంగ ప్రముఖుల కూడలి కార్యక్రమాన్ని మరింత ఉత్సాహవంతంగా రూపొందించే ప్రయత్నంలో ఉన్నట్లు అనిపిస్తోంది.ప్రేక్షకులకు సూచన: పెద్ద సంఖ్యలో హాజరుకావునందున ముందస్తు ఏర్పాట్లు మరియు పార్శ్వోద్యమాల కోసం వేళ ముందే చేరవ్ మెరుగ్గా ఉంటుంది.

# Telangana Set to Emerge as an Electric Vehicle Hub



Gachibowli, January 27 (Nagara Nijam):Telangana has strong potential to emerge as a major hub for electric vehicles, said State Energy Department Special Chief Secretary Naveen Mittal. He stated that Hyderabad is steadily developing into a key nodal capital for the electric vehicle sector. He was speaking as the chief guest at a programme held at the Engineering Staff College of India, Gachibowli. On the occasion, India's first-ever Electric Vehicle Battery Sustainability Engineer Course was formally launched, and the course material was released.Addressing the gathering, Naveen Mittal said the electric vehicle revolution has already begun and urged people to embrace technological change. He pointed out that hundreds of electric buses and thousands of electric cars are already operating on roads daily. With higher mileage, lower maintenance costs, and eco-friendly benefits, electric vehicles are expected to dominate road transport in the coming years.He further observed that India has long depended on petroleum-based vehicles, leading to massive imports of fuel from other countries. Fluctuations in global conditions place a heavy burden on the nation's economy due to petroleum imports. By using electricity generated through solar power and other renewable sources, the country can also protect the natural environment. He emphasized that society must gradually move towards adopting electric vehicles exclusively in the future.Speaking on the occasion, ESCI Director G. Rameshwar Rao said the Electric Battery Sustainability Engineer Course has been introduced for the first time in India with the support of the Ministry of Skill Development and Entrepreneurship, Government of India, and the National Council for Vocational Education and Training.He explained that candidates aged between 18 and 45 years, holding or pursuing a final-year B.Tech degree in Mechanical, Electrical, Electronics, Chemical, or Environmental Engineering, are eligible for the course. The training includes 150 hours of theory, 330 hours of practical sessions, and 120 hours of on-the-job training.The course is aligned with the National Skills Qualifications Framework Level Six, which is equivalent to a postgraduate diploma. With a nominal fee of ?20,000, the programme offers comprehensive training in battery types, technologies, recycling, battery safety, carbon credit mechanisms, and related areas, as batteries are a critical component of all electric vehicles. Interested candidates can obtain detailed information at the Engineering Staff College of India, Gachibowli.IEI President-Elect Manish Mahendra Kothari, President V.B. Singh, former President Ranganath, and Secretary and Director General Mohan Jeet Singh Syal stated that introducing such employment-oriented courses is a matter of pride for the Institution of Engineers and contributes to sustainable development and the Prime Minister's vision of "Viksit Bharat."The course is coordinated by P. Saikishore of the Faculty Development Programme Cell. Vasavi Motors Managing Director Venkatesham also participated in the programme. Students from various engineering colleges, along with ESCI staff and department heads, were present. Vidyasagar proposed the vote of thanks.



NN TV
TELANGANA
తెలుగు